


# బుక్ మార్క్ ని తయారు చెయ్యడం

ఇది మీ మొదటి ప్రొజెక్ట్ ..ఈ వీడియో లో మీరు బుక్ మార్క్ ఎలా చెయ్యాలో నేర్చుకుంటారు , మీరు ఇప్పటికే కుట్టు పాఠాలు నేర్చుకుంటే చాలా సులువుగా ఉండాలి



మొదలు పెట్టేందుకు:

- మీకు రెండు గుడ్డ ముక్కలు కావాలి, వాటిల్లో ఒక ముక్క 8 ఇంచెస్ / 2 ఇంచెస్ ఉండేలా చూసుకోవాలి

-6ఇంచెస్ / రెండు ఇచ్చేస్ ఉండెలా చూసుకోవాలి

-దాన్ని  మీరు 4 ఇంచెస్/ 2 ఇంచెస్ ఉన్న ఒక ముక్కగా భావించాలి

వీటితో పాటు మీకు ఒక టెస్సల్ కూడా కావాలి..అది మీరు చేసినది అయినా కావొచ్చు. లేదా షాప్ నుంచి అయినా తెచ్చుకోవచ్చు..



జిగ్ జాగ్ అంచుకోసం మీరు పింకింగ్ షేర్స్ తో మీరు అన్నీ ముక్కల అంచులను ట్రిమ్ చేసుకోవాలి , దాని వల్ల గుడ్డ పోగులు బయటికి రావు .

ఆ తరువాత రెండు పెద్ద గుడ్డ ముక్కలను తీసుకొని తప్పుల వైపు ని వెనక వెనక పెట్టాలి..ఆ తరువాత రెండు చిన్న ముక్కలను పెద్ద ముక్కలపై సారైనా విధంగా పెట్టి అలైన్ చేసుకోవాలి.

గుండు సూదులతో అన్నీ ముక్కలను గట్టిగా ఉండేలా చూసుకోవాలి , ..పైన ఉన్న రెండు బట్టముక్కల మధ్యభాగం లో టస్సెల్ ని గుచ్చి  బట్టముక్కలు కదలకుండా చేసుకోవాలి.




మీరు ఈ పని పూర్తి చేసిన తరువాత ఇక మీ బుక్ మార్క్ కుట్టడానికి , మొదలు పెట్టడానికి సిద్ధమౌతుంది.

పాదం కింద బట్ట పెట్టి పాదం తో కుట్టుని సరిచేసి పాదాన్ని చూస్తూ ప్రెషర్ ఫుట్ ని కిందకి పెట్టండి.

ఆ తరువాత కుట్టు పద్ధతులను చూసి , ఒకదాన్ని ఎంచుకోండి. ఇక్కడ మేము పేటన్ D ని ఎంచుకున్నాము , పేటన్ ని సెట్ చెయ్యడానికి సెలక్టర్ నాబ్ ని D కి తిపాలి.

దాన్ని కుట్టు పొడుగు ఎంపిక వైపు తిప్పి మీ డెకరేటివ్ స్టిచ్ ని ఎంచుకోవటానికి SS మోడ్ మీద డైల్ సెట్ చేసుకోవాలి. ఇప్పుడు మీరు కుట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.



నెమ్మదిగా కుట్టడం మొదలు పెట్టి క్రమమంగా వేగాన్ని పెంచండి. మీ ఫ్యాబ్రిక్ ప్రెషర్ ఫుట్ తో అలైన్ అయ్యి ఉండేలా కుట్టు మిషన్ పేటన్ వేసేలా చూసుకోవాలి ,మీరు దాన్ని కుట్టేటప్పుడు సూదులు తియ్యడం మర్చిపోకూడదు.

బట్ట కిందకు చేరుకోగానే నీడిల్ కిందే ఉండాలి. ప్రెషర్ ఫుట్ ని పైకి ఎత్తి జాగ్రత్త గా ఫ్యాబ్రిక్ ని తిప్పాలి ..అడుగు చివరిని అలైన్ చేసుకోవాలి.ఇది పూర్తి అవ్వగానే బట్టకి మూడు వైపులా ఇదే విధంగా కుట్టు వెయ్యాలి.

పైకి చేరుకోగానే బట్టకి ఉన్న టస్సెల్ కి పెట్టిన సూదిని తీసేయాలి , అది కదలకుండా చూసుకోవాలి బుక్ మార్క్ చుట్టూ కుట్టుపడేంతవరకుమీరు కుట్టు వేస్తూనే ఉండాలి.

బుక్ మార్క్ తొలగించి ఫ్యాబ్రిక్ కి అన్నీ వైపులా ఎక్కువగా ఉన్న దారాలను , కత్తిరించి ట్రిమ్ చెయ్యాలి.



ఇప్పుడు మీ బుక్ మార్క్ సిద్ధమైంది , ఈ కుట్టు విధానాన్ని చూడండి , ఇప్పుడు మీకు ఈ డిజైన్ భాగం కనిపిస్తుంది .

మీ సుజనాత్మకతను ఉపయోగించి రకరకాల బుక్ మార్క్స్ ని తయారు చేయండి బట్ట ఇతర మెటీరియల్స్ తో ప్రయోగాలు చెయ్యండి.

మీ సుజనాత్మకత కల్పనని పెంచుకొని ప్రతి బుక్ మార్క్ కి మీ ప్రత్యేకమైనా టచ్ ని జోడించండి వాటిని కచ్చితంగా బహుమతులు గా మల్చుకోండి!